ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 310 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 16 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## ఆసక్తిరేపుతున్న సీఎం రేవంత్
# ఢిల్లీ పర్యటన
### స్థానిక సంస్థల ఎన్నికలు, మంత్రివర్గ విస్తరణపై రాహుల్‌గాంధీతో చర్చలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ పార్టీ అధినాయకత్వంతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో పాటుగా.. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పైనా రేవంత్ పార్టీ ముఖ్య నేత రాహుల్ తో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఆరుగురుకి అవకావం పైనా ప్రతిపాదలు కోరారు. ఇక, టీపీసీసీకి కొత్త ఇంఛార్జ్ రావటంతో.. పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల పైన నిర్ణయాలు తీసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారింది. తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త ఇంఛార్జ్ ను నియమిస్తూ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంది. తక్కువ కాలంలోనే తెలంగాణ పార్టీ ఇంఛార్జ్ ల మార్పు రాజకీయంగా చర్చకు కారణమవుతోంది. ఇప్పుడు నూతన బాధ్యతలను మీనాక్షి నటరాజన్ కు అప్పగించారు. రాహుల్ టీం లో కీలకంగా ఉన్న మీనాక్షికి తెలంగాణ బాధ్యతలు అప్పగించటం ద్వారా రాష్ట్రంలో వ్యవహారాల పైన పార్టీ హైకమాండ్ మూడ్ ఏంటనేది స్పష్టం అవుతోంది. ఇదే సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన పిలుపు మేరకు సీఎం రేవంత్ పార్టీ అగ్ర నాయకత్వంతో సమావేశం అవుతున్నారు. ఈ భేటీలో కీలక అంశాల పైన చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతుండగా.. ఇప్పుడు ఆమోదం దిశగా చర్చ జరుగుతోందని సమాచారం. కులగణన

..మిగతా 2లో



## మరోసారి సమగ్ర
# కులగణన సర్వే
### కులగణన వివరాల నమోదు కోసం టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు
### స్వచ్ఛందంగా ముందుకొచ్చి వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి
### టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేస్తే అధికారులే మీ ఇంటికి వస్తారని వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** సమగ్ర కులగణనలో పాల్గొనని వారి వివరాలను అధికారులు రేపటి నుంచి నమోదు చేయనున్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారి వివరాలను నమోదు చేసుకోనున్నారు. కులగణన కోసం 040-21111111 టోల్ ఫ్రీ నంబరు అందుబాటులో ఉంటుందని ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చి మరీ సంబంధిత వివరాలను నమోదు చేస్తారని వెల్లడించారు.

**అందుబాటులోనే ఎన్యూమరేటర్లు :**
గ్రామీణ ప్రాంతాలకు ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలు, నగరాల్లో వార్డు, డివిజన్ కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి సమగ్ర కుటుంబ

..మిగతా 2లో

## జయలలిత ఆస్తుల విలువ
# 4 వేల కోట్లకు పైనే
### కళ్లుచెదిరేలా ఆభరణాలు, చెప్పులు, చీరలు



**బెంగళూరు, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** దివంగత తమిళనాడు సిఎం జయలలిత ఆస్తులు చూస్తే కళ్లు చెదిరి పోవాల్సిందే. బంగారం, వజ్ర వైఢూర్యాలు మొదలు కాళ్లకు వేసుకునే చెప్పల వరకు అన్నీ ప్రత్యేకమే. ఇప్పుడు ఆ ఆస్తులను జప్తు చేసుకున్న సమయంలో వాటి విలువను 913.14 కోట్లుగా అధికారులు

..మిగతా 2లో

## ఏప్రిల్ 1 నుంచి
# కొత్త పింఛన్ విధానం




**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్ప టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ

..మిగతా 2లో

## జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి
# సునీత విలియమ్స్
### బూమ్మీదకు వచ్చిన తరవాత ఆనేక ఆరోగ్య సమస్యలు
### వెల్లడించిన మరో ఆస్ట్రోనాట్ బుచ్ విల్మోర్



**న్యూయర్క్, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మీదకు చేరుకున్నాక ప్రత్యేక పరిస్థితుల్లో ఉండాల్సి ఉంటుంది. వారి దేహం సాధారణ

..మిగతా 2లో





## లవ్‌జిహాదీకి అడ్డుకట్టకు
# కఠిన చర్యలు
### మతమార్పిడులను అడ్డుకునేందుకు చట్టం
### ఏడుగురితో కమిటీ వేసిన మహా సర్కార్

**ముంబయి, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** లవ్ జిహాద్‌ను అడ్డుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉప క్రమించింది. దీనిని అడ్డుకునే క్రమంలో ఓ చట్టం తీసుకొచ్చే ఆలోచన చేస్తోంది. ప్రేమపేరుతో మత మార్పిడులకు పాల్ప డుతున్న ఘటనలను అడ్డుకోవడానికి

..మిగతా 2లో

## ఏ లెక్కన 42 శాతం
# రిజర్వేషన్లు ఇస్తారు



### జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి
### బిసి జనాభాపై తప్పుడు లెక్కలు సరికాదు
### గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి
### జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్

**ఖమ్మం, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే

..మిగతా 2లో

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని
# అప్పులకుప్పలుగా మార్చారు
### రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు
### విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**నల్లగొండ, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్

..మిగతా 2లో



# మరోసారి సమగ్ర కులగణన సర్వే

మొదటి పేజీ తరువాయి...

వివరాలను నమోదు చేసుకోవచ్చని సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. కార్యాలయాల్లో శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు అందుబాటులో ఉంటారన్నారు. కులగణన సర్వే వెబ్‌సైట్ https://seeepcsurvey.cgg.gov.in నుంచి అప్లికేషన్ ఫారం డౌన్‌లోడ్ చేసుకుని దానిని నింపి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో అందజేయవచ్చని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల 56 వేల 323 కుటుంబాల వివరాలు గతంలో జరిగిన కులగణనలో నమోదు కాలేదని ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

మొదటి పేజీ తరువాయి...

రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్‌గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్ ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు. వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్‌గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.

# లవ్‌జిహాదీకి అడ్డుకట్టకు కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి...

ఏడుగురు సభ్యులతో ఓ కమిటీని వేసింది. మహారాష్ట్ర డీజీపీ సంజయ్ వర్మ ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. బలవంతపు మత మార్పిడుల కు సంబంధించి వేర్వేరు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాలు, ఈ తరహా ఘటనలను అడ్డుకొనేందుకు న్యాయపరంగా ఉన్న అవకాశాలను ఈ కమిటీ ప్రభుత్వానికి తెలియజేయనుంది. మహారాష్ట్రకు చెందిన శ్రద్ధా వాకర్‌ను ఆమె ప్రియుడు అఫ్తాబ్ పూనావాలా 2022లో ముక్కలుగా చేసి అంతమొందించాడు. దీంతో అప్పట్లో లవ్ జిహాద్ అంశం తెరపైకి వచ్చింది. హిందూ అమ్మాయిల్ని ప్రేమ పేరుతో వివాహం చేసుకుని మత మార్పిడులకు పాల్పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో దీనిపై తీవ్రంగా చర్చ జరిగింది. ఈ అంశంపై తాజాగా అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. అయితే, ఈ కమిటీ వేయడాన్ని విపక్షాలు తప్పుబట్టాయి. రాష్ట్రంలోని సమస్యలపై దృష్టి సారించాలని ఎన్సీపీ (శరద్ పవార్) నేత సుప్రియా సూలే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ప్రేమ, పెళ్లి అనేవి వ్యక్తిగత వ్యవహారాలని పేర్కొన్నారు. ముస్లింలను వేధించడం, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టడంపైనే ప్రభుత్వం దృష్టి సారించిందంటూ సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు ఆజ్మీ పేర్కొన్నారు. 'లవ్ జిహాద్' అనేది ఓ అపోహ మాత్రమేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే హుస్సేన్ దల్వాయి అన్నారు. దేశంలో ఎవరు ఏ మతాన్నైనా స్వీకరించే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పిస్తోందని గుర్తు చేశారు. అయితే, దేశంలోనూ, మహారాష్ట్రలోనూ ఇలాంటి లవ్ జిహాద్ కేసులు బోలెడని భాజపా ఎమ్మెల్యే మంగళ్ లోధా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఏడుగురు సభ్యులతో ఓ కమిటీని వేసింది. మహారాష్ట్ర డీజీపీ సంజయ్ వర్మ ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. బలవంతపు మత మార్పిడుల కు సంబంధించి వేర్వేరు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాలు, ఈ తరహా ఘటనలను అడ్డుకొనేందుకు న్యాయపరంగా ఉన్న అవకాశాలను ఈ కమిటీ ప్రభుత్వానికి తెలియజేయనుంది. మహారాష్ట్రకు చెందిన శ్రద్ధా వాకర్‌ను ఆమె ప్రియుడు అఫ్తాబ్ పూనావాలా 2022లో ముక్కలుగా చేసి అంతమొందించాడు. దీంతో అప్పట్లో లవ్ జిహాద్ అంశం తెరపైకి వచ్చింది. హిందూ అమ్మాయిల్ని ప్రేమ పేరుతో వివాహం చేసుకుని మత మార్పిడులకు పాల్పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో దీనిపై తీవ్రంగా చర్చ జరిగింది. ఈ అంశంపై తాజాగా అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. అయితే, ఈ కమిటీ వేయడాన్ని విపక్షాలు తప్పుబట్టాయి. రాష్ట్రంలోని సమస్యలపై దృష్టి సారించాలని ఎన్సీపీ (శరద్ పవార్) నేత సుప్రియా సూలే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ప్రేమ, పెళ్లి అనేవి వ్యక్తిగత వ్యవహారాలని పేర్కొన్నారు. ముస్లింలను వేధించడం, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టడంపైనే ప్రభుత్వం దృష్టి సారించిందంటూ సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు ఆజ్మీ పేర్కొన్నారు. 'లవ్ జిహాద్' అనేది ఓ అపోహ మాత్రమేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే హుస్సేన్ దల్వాయి అన్నారు. దేశంలో ఎవరు ఏ మతాన్నైనా స్వీకరించే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పిస్తోందని గుర్తు చేశారు. అయితే, దేశంలోనూ, మహారాష్ట్రలోనూ ఇలాంటి లవ్ జిహాద్ కేసులు బోలెడని భాజపా ఎమ్మెల్యే మంగళ్ లోధా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు.

# ఢిల్లీలో ఆప్‌కు వరుస షాక్‌లు

## బిజెపిలో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ ఘోరంగా ఓడిపోవడంతో పార్టీ నేతలు షలక్ ఇస్తున్నారు. ఈ ఓటమి నుంచి తేరుకోకముందే.. మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికీ ఢిల్లీ సిఎం ఖరారు కాలేదు.. ప్రభుత్వం ఏర్పడకముందే.. ఆప్ నేతలు బిజెపిలో చేరేందుకు క్యూ కడుతున్నారు. తాజాగా శనివారం ముగ్గురు కౌన్సిలర్లు బిజెపిలో చేరారు. వీరంతా ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ సమక్షంలో కమలం కండువా కప్పుకున్నారు. ఏప్రిల్‌లో జరిగే మేయర్ ఎన్నికలకు ముందు ఈ పరిణామం ఆప్‌కి ఎదురెబ్బ అని చెప్పొచ్చు. కాగా, ఆప్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు అనిత బసోయ (ఆండ్రూస్ గంజ్), నిఖిల్ చాప్రాన (హరి నగర్), ధర్మవీర్ (ఆర్కేపురం) చేరికపై వీరేంద్ర సచ్‌దేవ మాట్లాడుతూ.. 'ఢిల్లీ కేంద్రంలో, అసెంబ్లీ, మున్సిపల్ స్థాయిల్లో ట్రిపుల్ ఇంజన్ సర్కారు ఏర్పడనుంది. మోడీ ఆశిస్తున్న వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఢిల్లీ అభివృద్ధికి ఇదే సరైన తరుణం' అని అన్నారు. ఢిల్లీని క్లీన్ అండ్ బ్యూటిఫుల్ సిటీగా మార్చేందుకు ఆప్ కౌన్సిలర్లు బిజెపిలో చేరారు' అని ఆయన అన్నారు.

# ఏ లెక్కన 42 శాతం రిజర్వేషన్లు ఇస్తారు

మొదటి పేజీ తరువాయి...




మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు. గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వేలో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

# జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

మొదటి పేజీ తరువాయి...

స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని నాసా నిపుణులు తెలిపారు. ఇప్పటికే వారి తిరుగు ప్రయాణం దాదాపు ఖరారైంది. ఎనిమిది నెలల ఎదురుచూపుల తర్వాత.. మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన భూ వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవని అంటున్నారు. వారి దేహం మొత్తం చిక్కి శల్యమైనట్లుగా మారింది. వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. అందుకే వారు తిరిగి వచ్చాక పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుంది. ఈవిషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడించారు. 'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుందని విల్మోర్ వెల్లడించారు. స్పేస్‌లో తెలియాడుతూ ఉండే వ్యోమగాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమి పైకి తిరిగి రావాల్సిఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు. వారు చేరుకున్న తరవాత పరిస్థితులు అధ్యయనం చేస్తారు.




# నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు.

# మోసపూరిత కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

## ప్రధాని మోదీ వర్గానికి.. కాదు.. ప్రజలందరినీ మనిషి

## ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్

**సిద్దిపేట, ఫిబ్రవరి 15 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలో లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక వర్గానికి, సమాజానికి చెందిన వారు కాదు.. ప్రజలందరి మనిషి. ప్రపంచ ఖ్యాతి కలిగిన వ్యక్తి అని తెలిపారు. మోదీపై గతంలో రాహుల్ గాంధీ కూడా ఇలాగే అవాకులు, చెవాకులు పేలారని అన్నారు. రాహుల్‌కు పట్టిన గతే రేవంత్ కు పట్టడం ఖాయమని హెచ్చరించారు. మోదీని విమర్శిస్తే, పేరు వస్తుందని రేవంత్ అనుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన తప్పుల తడకగా మారిందని విమర్శించారు. మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనం మైనార్టీలతో కూడిన బీసీ కుల జాబితా అని చెప్పారు. ముస్లింలను బీసీలో చేర్చి..ఓట్ల కోసం పాకులడుతున్నారని మండిపడ్డారు. మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని చెప్పారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా భావించి ప్రభుత్వానికి కళ్లెం వేయాలని అన్నారు. మేధావులు ఆలోచన చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిను చూసి సమాజం తల దించుకుంటోందని విమర్శించారు.

# ఆసక్తిరేపుతున్న సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

మొదటి పేజీ తరువాయి...

పూర్తి చేయటంతో సూర్యాపేటలోనూ.. గద్వాల్ లోనూ ఏప్రిల్ నూ సభలు ఏర్పాటు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ సభలకు రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. ఇక.. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పూర్తి చేసిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాలను పార్టీ నాయకత్వానికి వివరించనున్నారు. మంత్రివర్గ విస్తరణకు ఈ సారి ఆమోదం లభిస్తుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరికి అవకాశం ఇవ్వాలనే అంశం పైన సామాజిక సమీకరణాల ఆధారంగా తుది జాబితా ఖరారు చేయనున్నారు. అదే విధంగా నామినేటెడ్ పదవుల భర్తీ పైన చర్చించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కు ముందే నామినేటెడ్ పదవులు భర్తీ చేయటం ద్వారా పార్టీలో జోష్ వస్తుందని భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ పదవుల ఖరారు పైన నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# జయలలిత ఆస్తుల విలువ 4 వేల కోట్లకు పైనే

మొదటి పేజీ తరువాయి...

మదింపు వేయగా.. అది నేడు కనీసం రూ.4,000 కోట్లుగా ఉండొచ్చని అనధికారికంగా తెలుస్తోంది. అయితే ఇంతకుమించి ఉంటుందని అంటున్నారు. ఇక పోయెస్ గార్డెన్ గురించి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి తమిళనాడు దివంగత సీఎం జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికారులు అప్పగించారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారాగారంలో ఇప్పటి వరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10,000 చీరలు, 750 జతల పాదరక్షలు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు తదితరాలను తీసుకు వెళ్లేందుకు భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్‌ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు. జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004లో తమిళనాడు నుంచి కర్ణాటకకు బదిలీ అయినప్పుడు అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను ఇక్కడికి తీసుకువచ్చి భద్రపరిచారు. మరోవైపు తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్ణాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు సర్వోన్నత న్యాయస్థానంలో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం తోసిపుచ్చింది.

# మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

మొదటి పేజీ తరువాయి...

రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# రోడ్డుకిరువైపులా ఉన్న ఫుట్ పాత ఆక్రమణల తొలగింపు

## పాత కర్నూల్ రోడ్డు నుంచి కాటేదాన్ స్వప్న థియోటర్ వరకు ..

బుద్వేల్, ఫిబ్రవరి15(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ పాత కర్నూల్ రోడ్డు చౌరస్తా నుంచి కాటేదాన్ స్వప్న థియోటర్ వరకు రోడ్డు కిరువైపుల ఫుట్ పాత్ లను ఆక్రమించి వెలసిన అక్రమ నిర్మాణాలను శనివారం జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి.వెంకన్న, రాజేంద్రనగర్ 'సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ నేతృత్వంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ కూల్చివేత్తలను చేపట్టారు. ఈ రహదారిలో ఫుట్ పాత్ లను ఆక్రమించి నిర్మించుకున్న 68 షెడ్లను, డబ్బాలను తొలగించారు. రోడ్డును. ఫుట్ పాత్ లను ఆక్రమించుకుని డబ్బాలు, షెడ్లు, వేయడం వల్ల నిత్యం ట్రాఫిక్ స్థంబించి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ హల్చివేత్తలను చేపట్టినట్లు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ తెలిపారు. పాతనగరం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వెళ్లే ప్రయాణికులకు, కాటేదాన్ పారిశ్రామిక వాడ కు వచ్చే వాహనాలకు పాత కర్నూల్ రోడ్డులో వెలసిన ఫుట్ పాత్ ఆక్రమణల వల్ల చాలాఇబ్బందులు కలుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు.

**దశలవారిగా అన్ని ప్రాంతాలలో ఫుట్ పాత్ అక్రమణలను**




పాత కర్నూల్ రోడ్డులో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించిన రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అదికారులు

**తొలగిస్తాం : టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీదర్:**

దశల వారిగా రాజేంద్రనగర్ సర్కిల్ లోని అన్ని ప్రాంతాలలో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ తెలిపారు. దుర్గానగర్ నుంచి పల్లెచెరువు వరకు ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించడం జరిగిందన్నారు. ఒకటి రెండు రోజులలో అత్తాపూర్ నుంచి అరాం ఘర్ చౌరస్తా వరకు రోడుకిరువైపుల ఉన్న ఫుట్ పాత్ లను తొలగిస్తామన్నారు. ఆ తర్వాత రాజేం ద్రనగర్, బుద్వేల్ ప్రాంతాలలో ఫుట్ పాత్ ఆక్రమణలు, రోడ్డు పక్కన వెలసిన డబ్బాలను తొలగిస్తామని టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ తెలిపారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండ ఉండాలనే ఈ కూల్చివేత్తలు చేస్తున్నామన్నారు.



## నేడు గగన్ పహాడ్ కాటేదాన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్ ల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. మెటల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సర్వీసింగ్ గల్లి ప్రాంతం, శివాజీ నగర్ పీటర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, రవి ఫుడ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రవి ఫుడ్స్ కంపెనీ, రామ్ చరణ్ ఆయిల్ మిల్, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సిలికాన్ రబ్బర్, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు గగన్ పహాడ్, మెట్రో మాల్ వెనకవైపు, శాతం రాయి పారిశ్రామిక వాడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉ ంటుందని ఆయన పేర్కొన్నారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కాటేదాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పుస్తి ఫుడ్స్, చింటూ ఫుడ్, సాగర్ గుట్కా, చావ్లా ఫుడ్స్, భగవతి దాల్మిల్, ఏఎంసీ ప్లాస్టిక్, కాటేదాన్ పారిశ్రామిక వాడ, సిటిజన్ కాంటా విద్యుత్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సిటిజన్ కాంట ప్రాంతం, వికాస్ ఫుడ్, డుక్కీస్, వి ఎం ఎల్ ఫర్నిచర్, వివిఎల్ ఫర్నిచర్, చాట ఏ కంపెనీ, కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గంగోత్రి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గణేష్ నగర్, అమ్మ గార్డెన్, పైనియర్ స్కూల్, బాబా టెంట్ హౌస్, షమా టెంట్ హౌస్, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దుర్గామాత విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన దుర్గామాత టెంపుల్, కలకత్తా ప్లాస్టిక్ కంపెనీ, సాయిబాబా నగర్ కాటేదాన్ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన విశ్వకర్మ ఇండస్ట్రీస్, బెటర్ కంపెనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



బవానీ కాలనీలో జరిగిన సేవా లాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



బాబుల్ రెడ్డి నగర్ లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, ఫిబ్రవరి15 (ప్రభాత ఉదయం): బంజారాల జాతి ప్రజల చైతన్యం కోసం, వారి హక్కులు, అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కొనియాడారు. శనివారం బవానీకాలనీ, ప్రేమావతిపేట్ పార్కులో జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా బంజారాలు ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను సన్మానించారు.

**బాబుల్ రెడ్డి నగర్‌లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి :**

బాబుల్ రెడ్డి నగర్ లో జరిగిన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలలో మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. సంత్ సేవాలాల్ మహరాజ్ 1739 ఫిబ్రవరి 15న కర్ణాటక లోని శివమొగ్గ జిల్లాలోని సుగొండన్ కొప్పలో జన్మించారన్నారు. ఆయనను బంజార సమాజానికి సామాజిక సంస్కర్త, ఆధ్మాత్మిక గురువుగా పరిగణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, కిషన్ నాయక్, క్రాంతికుమార్. సోమ్లా నాయక్, భాస్కర్ నాయక్. లక్ష్మణ్ నాయక్. నర్సియా నాయక్, వెంకట్ నాయక్. బాబు నాయక్ విజయ్ కుమార్, పి.సంతుగౌడ్, అడికె జనార్ధన్, ఎన్.శ్రీనివాస్ రెడ్డి, రావుల భాస్కర్, పాండు యాదవ్, శంకర్ రెడ్డి, తలారి చిన్న తదితరులు పాల్గొన్నారు.

**బుద్వేల్ శ్రీ క్రిష్ణ కాలనీలో..**

బుద్వేల్ శ్రీ క్రిష్ణ కాలనీలో బంజార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. గిరిజన జాతి ఉద్యోగులు. వ్యాపారులు, యువతీ యువకులు, మహిళలు కలసి భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో బంజార సంక్షేమ సంఘం అద్యక్షుడు విశ్లవత్ శ్రీహరి నాయక్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు వివిధ పార్టీల నాయకులు హాజరై పూజలలో పాల్గొన్నారు.



బాబుల్ రెడ్డి నగర్ లో జరిగిన సేవా లాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్, నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా తదితరులు

**బీఆర్ఎస్ నాయకుల ఆద్వర్యంలో...**

సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. బాబుల్ రెడ్డినగర్ లో జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలలో మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.వెంకటేశ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, బండ రాజేశ్ యాదవ్, అరుణ్ ముదిరాజ్ లు పాల్గొని పూజలు చేశారు. బంజారాల హక్కుల సాధనకు నడుంబిగించి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్ నాయక్, విజయ్ కుమార్, , మహేశ్ నేత, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




బుద్వేల్ శ్రీ కృష్ణ కాలనీలో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న బంజార సంక్షేమ సంఘం నాయకులు



## పెద్ద తూప్రా తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు

శంషాబాద్, ఫిబ్రవరి 15( ప్రభాత ఉదయం) బంజారాల ఆరాధ్య దైవం బంజారాల హక్కుల స్ఫూర్తి ప్రదాత సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా. పెద్ద తుప్రా తండా లోని స%శీ%త్ సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్. ఉపాధ్యక్షుడు రవీందర్ నాయక్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమాజంలో బంజారాల జాతి చైతన్యం కోసం వారి యొక్క హక్కుల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి వారి అభివృద్ధికి బాటలు వేసినటువంటి మహానీయుడు సంత సేవాలాల్ మహారాజ్ ఈ దేశంలో బంజారాల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం ఎంతగానో తాపత్రయపడి వారికి ఒక గౌరవమైన స్థానాన్ని కల్పించినటువంటి మహెూన్నతమైన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ .



డాక్టర్ మాలోత్ రమేష్ నాయక్

## ఈ నెల 17న వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

బుద్వేల్, ఫిబ్రవరి15(ప్రభాత ఉదయం): ఈ నెల 17న రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సేవాలాల్ మహరాజ్ జయంతిని నిర్వహించనున్నట్లు డాక్టర్ మాలోత్ రమేష్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా బంజారా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర అగ్రికల్చరల్ మిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ హాజరౌతారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులు, పనిచేస్తున్న ఉద్యోగులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

**ఫిబ్రవరి 15న సెలవు ప్రకటించడం సంతోషకరం :**

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న గిరిజన, లంబాడ ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు ప్రకటిస్తు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు డాక్టర్ మాలోత్ రమేష్ నాయక్ తెలిపారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



సాయి బాబా నగర్‌లో జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత

బుద్వేల్, ఫిబ్రవరి15(ప్రభాత ఉదయం): బస్తీలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం వలన ఆ ప్రాంతాలలో ప్రశాంతత నెలకొంటుందని మైలారేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సాయిబాబానగర్ శ్రీ శివాంజనేయ స్వామీ దేవాలయం, నవ గ్రహ, నాగదేవత, ఎల్లమ్మ, గ్రామదేవత అయిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమ పూజలలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూషణ్, మల్లికార్జున్ శర్మ, రాజలింగం, మోహన్, అశోక్, బాలక్రిష్ణ, నాగేశ్వర్రావు, సురేశ్ తో పాటు బీజేపీ నాయకులు పి.మల్లేశ్ యాదవ్, ఆడికె జనార్ధన్, రావుల భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యువత నుద్దేశించి మాట్లాడుతున్న ప్రముఖ మానసిక నిపుణులు డాక్టర్ ఎం ఎ ఖరీమ్

## మానసిక ఒత్తిడిని అధిగమించాలి

### సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఎ కరీం

బుద్వేల్, ఫిబ్రవరి15 (ప్రభాత ఉదయం): పోటీ ప్రపంచంలో మారుతున్న కాలంతో పాటు య వతీ యువకుల ఆలోచనా సరళిలో మార్పు ఎంతైన అవసరం అని తెలంగాణ సైకాలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం. ఎ కరీం అన్నారు. రాజేంద్రనగర్ లోని కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (సీటీఐ) లో శనివారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మానసిక అవగాహన సదస్సులో పాల్గొన్న యువతీ యువకులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. జీవితంలో విజయాలు సాదించాలంటే చేసే పని మీద శ్రద్ధ, పట్టుదల ఉండాలన్నారు. అధునిక జీవన శైలికి అలవాటు పడిన యువత ఉద్వేగ నియంత్రణ కోల్పోయి మానసిక రుగ్మత వైకల్యానికి గురవుతున్నారన్నారు. యువత భావి జీవితం బాగుండాలంటే ఇతరుల మీద ఆధారపడకుండ స్వతంత్ర్యంగా జీవించడానికి తగిన ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందిం చుకోవాలన్నారు. జీవన క్రియలలో ఏర్పడే అసమానతలను తనకు తాను గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ పేరుతో బ్లాక్‌మెయిల్

కర్నూలు,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ):కర్నూలు జిల్లా ఆదోనిలో బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు పట్టణంలోని మధు ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకుడు గుర్రెడ్డిని బెదిరించారు. ఆదోని ఒకటో పట్టణ సీఐ శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన రఘునాథ్, ఆడివేష్.. ఆసుపత్రిలో వైద్యసేవలపై ఆర్టీఐ పిటిషన్లు వేస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. రూ.50లక్షలు డిమాండ్ చేయడంతో ఆసుపత్రి యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన పోలీసులపై కూడా నిందితులు దాడికి యత్నించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ శ్రీరామ్ తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

### అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావు

బుద్వేల్, ఫిబ్రవరి 15(ప్రభాత ఉదయం):విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో చదువుకోవాలని అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. సులేమాన్నగర్ డివిజన్ లోని గుల్షన్ ఏ ఇర్షాద్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఎం ఎం పహాడీ లో గల పింక్ రోజ్ హాల్ లో జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావు చిన్నారులకు మెడల్స్ ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను చక్కగా నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నవ్ నెంబరు కు చెందిన చెందిన అష్రఫ్ కరీం మజీద్ నాయకుడు కరీం సాహెబ్ , పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ హబీబ్ ఉల్ రెహమాన్, ఎస్ ఐ శ్రీను తదితరులు పాల్గొన్నారు





విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందచేసిన అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు.. విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు



# పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి: హెచ్ఎం రేవతి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి15(ప్రభాత ఉదయం)పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు రేవతి సూచించారు. శనివారం ధరూర్ మండలంలోని జాంపల్లి గ్రామ ఎంపీపీఎస్ లో తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులచే పాఠాలు చదివించారు. కొందరిచేత లెక్కలు చేయించారు.



# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి15(ప్రభాత ఉదయం)కేటిదొడ్డి మండలం ఉమిత్యాల తండాలో ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. స్వామివారికి, మాతా జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి బంజారాలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. బంజారాల అభివృద్ధికి సేవా లాల్ చేసిన కృషిని వారు కొనియాడారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేసి సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

## సిబ్బంది, నిర్వాహకులు, దాతలకు అభినందనలు

హైదరాబాద్, ఫిబ్రవరి15(ప్రభాత ఉదయం):సమాజ సేవా రంగంలో ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్రస్ట్ సిబ్బందికి, నిర్వాహకులకు, దాతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వహణ సాయం, సాధికారత జీవనోపాధి రంగాలలో పేదలకు, ఆపన్నులకు చేయూతనిస్తున్న మీ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఈ క్రమంలో మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ... మీ కృషి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు చంద్రబాబు.



ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

# కొత్తకోట పట్టణంలో శ్రీకృష్ణ దేవాలయంలో జరిగిన ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్, కవితా రెడ్డి దంపతులు

కొత్తకోట, ఫిబ్రవరి 15(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ కృష్ణ దేవాలయం లో శ్రీ కృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్టాపన , ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలలో సతీసమేతంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కవితా రెడ్డి దంపతులు పాల్గొన్నారు.



భక్తులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్, కవితా రెడ్డి దంపతులు

# విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలి

మెహదీపట్నం, ఫిబ్రవరి 15(ప్రభాత ఉదయం) తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఆర్టిజన్ల సర్వీసులను కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం మెహిదీపట్నంలోని విద్యుత్తు కార్యాలయంలో ఈనెల 20వ తేదీన తలపెట్టిన చలో విద్యుత్ సౌధ కార్యక్రమం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఐటిఐ చేసిన ఆర్టిజెన్స్ ను జె.ఎల్.ఎం,జె.పి.ఎ, యివ్వాలని విజ్ఞప్తి చేశారు. డిగ్రీ, పిజి అర్హత కలిగిన వారికి జూనియర్ అసిస్టెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిప్లమా ఉన్నవారికి సబ్ ఇంజనీర్ పోస్ట్ ఇవ్వాలన్నారు.

10th-ఇంటర్ చేసిన వారికి ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ ఇవ్వాలి,

చదువులేనివారికి తగిన ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జె.ఎ.సి.రాష్ట్ర కమిటీ ప్రతినిధులు

రవిచంద్ర, వేణుగోపాల్, నరేష్ చంద్ర, రఘు, శ్రీశైలం, రాము తదితరులు పాల్గొన్నారు.




చలో విద్యుత్ సౌధ పోస్టర్ ను విడుదల చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్స్ జేఏసీ ప్రతినిధులు



# సేవాలాల్ మార్గం మానవాళికి ఆదర్శం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి15 (ప్రభాత ఉదయం) గద్వాలలోని ప్రభుత్వ పీజీ సెంటర్ కళాశాలలో శనివారం బంజారా విద్యార్థుల ఆధ్వర్యంలో సంఘసంస్కర్త, ఆధ్యాత్మికవేత్త, బంజారా జాతి నిర్మాత శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు భోగ్ బండార్ పూజ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకటరెడ్డి పాల్గొని ప్రసంగించారు. సంత్ శ్రీ సేవాలాల్ బంజారా జాతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆనాటి కాలంలో ఒక వైపు ఆంగ్లేయుల క్రిస్టియన్ మతం ఒకవైపు, మరొక వైపు మహమ్మదీయ మత మార్పిడుల నుండి తన జాతిని కాపాడడం కోసం ఫేరా ఫేరి ఉద్యమం చేసి బంజారా జాతిని కాపాడిన హిందూ ధర్మపరిరక్షకుడు సేవాలాల్ అని, వారి బోధనలు కేవలం బంజారా జాతికే కాదు సమస్త మానవాళికి ఆదర్శం అని అన్నారు. తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డాక్టర్ పి. గోపినాథ్ రాథోడ్ మాట్లాడుతూ సేవాలాల్ సూచించిన సత్యం, అహింస, మార్గం అనుసరణీయం అని మద్యపాన నిషేధం ధూమపాన నిషేధం వంటి బోధనల ద్వారా మహోన్నతమైన బంజారా సంస్కృతిని కాపాడిన మహనీయుడు సేవాలాల్ అని ఆయన చూపించిన మార్గం నేటి యువతకు ఆదర్శం అని కొనియాడారు. సేవాలాల్ ఆశయాలను బంజారా యువత కొనసాగించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మహేందర్, బండారపల్లి అరవింద, బంజారా యూత్, బాలు రాథోడ్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, మోహన్ నాయక్, అంజలి. అభినయ, బోధన బోధనేతర సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సామ యమున - సామ భూపాల్ రెడ్డి దంపతులు



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


# కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణ మహోత్సవాలు

బుద్వేల్, ఫిబ్రవరి15(ప్రభాత ఉదయం) ఉప్పర్ పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాయలంలో శనివారం స్వామీ వారి పుష్కర బ్రహ్మోత్సవాలు, కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. వందల సంఖ్యలో భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అంతకు ముందు బస్తీ పురవీధులలో జరిగిన ఎదుర్కోలు ఉత్సవంలో హైదర్ గూడ ప్రణవభక్త సమాజం, ఉప్పర్ పల్లి శ్రీ వీరాంజనేయ భక్త సమాజం సభ్యులు పాల్గొని భజనలు చేశారు. ఆలయ ధర్మకర్త, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, ఆయన సతీమణి సామ యమున లు స్వామి వారికి కళ్యాణం నిర్వహించారు. వందల సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ఆరు గంటలకు జరిగిన గ్రామోత్సవం లో స్వామీ వారి ఉత్సవ విగ్రహాల ఊరేగిం పును నిర్వహించారు.

# కొత్తకోట పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో ఘనంగా ప్రాణ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం



ఆలయ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న వంగూరు లతా రమేష్ రెడ్డి దంపతులు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు మూలమల్ల భీంరెడ్డి

కొత్తకోట, ఫిబ్రవరి 15(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో ప్రాణ ప్రతిష్ట , ధ్వజస్తంభ మహోత్సవం ఘనంగా జరిగింది. శనివారం జరిగిన పూజా కార్యక్రమంలో యాగశాలలో వేద పండితుడు రాజేష్ , శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి ముఖ్య వాస్తు నిపుణులు ప్రవీణ్ , జోషి గోపాల స్వామి నుండి మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , వంగూరు లతా రామేశ్వర్ రెడ్డి , నాటవెల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య , మూలమల్ల విక్రం సింహారెడ్డి , భరత్ యాదవ్ లు ఆశీర్వాదం స్వీకరించారు.



# శాంతినగర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15(ప్రభాత ఉదయం) శాంతినగర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగశేఖర్‌రెడ్డి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ టి.శ్రీనివాస్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకు ముందు శాంతినగర్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా నాగశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శు భాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సంతోష్ వనపర్తి జిల్లా వీఆర్ కు బదిలీపై వెళ్ళారు.

# ఘనంగా కొనసాగుతున్న సమతా కుంభ్ ఉత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి15(ప్రభాత ఉదయం):ఆధ్యాత్మిక నగరిగా భాసిల్లుతున్న రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని శ్రీ రామానుజక్షేత్రంలో సమతా కుంభ్ 2025 ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. సమతాకుంభ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆరో రోజు ఉదయం సుప్రభాత గోష్ఠితో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. చినజీయర్‌స్వామి మార్గనిర్దేశంలో అందరూ ధ్యాన పద్ధతిని నేర్చుకున్నారు. ఆ తర్వాత అష్టాక్షరీ మంత్రజపంతో పాటు ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. సేవాకాలం, శాత్తుముత్తై తర్వాత భక్తులందరికీ స్వామివారు తీర్థం అందజేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608